ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 02.08.2025 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రైతుల సంక్షేమం కోసం ఉద్దేశించిన PM-KISAN సమ్మాన్ 20వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు విడుదల చేశారు.

2. రాష్ట్ర క్రీడా , పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఈరోజు హైదరాబాద్ లో జరిగే మొదటి విడత తెలంగాణ స్పోర్ట్స్ కాన్ క్లేవ్ ను ప్రారంభించారు.

3. బీసీలకు రాజకీయ విద్య ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును బిజెపి అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు.

4. బంగాళాఖాతంలో కొనసాగుతున్న ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో పలు చోట్ల ఈ రోజు, రేపు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది.

**PM KISAN**

రైతుల సంక్షేమం కోసం ఉద్దేశించిన PM-KISAN సమ్మాన్ 20వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు విడుదల చేశారు. వారణాసి పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఈ నిధులను విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా 9 కోట్ల 70 లక్షలకు పైగా రైతుల బ్యాంకు ఖాతాలకు నేరుగా 20 వేల 500 కోట్ల రూపాయల నగదును ప్రధానమంత్రి జమ చేశారు.

**బైట్ ... ప్రధానమంత్రి**

ఎన్.ఎస్.డి

**కిసాన్ సమ్మాన్ నిధి - సిరిసిల్ల బైట్**

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి డబ్బులు తనకు పంట పెట్టుబడులకు ఉపయోగపడుతున్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన రైతు అల్లం రాజేశం చెప్పారు. మా ఆకాశవాణి ప్రతినిధి రాచర్ల లక్ష్మీనారాయణతో రైతు రాజేశం మాట్లాడుతూ....

**బైట్ ... అల్లం రాజేశం**

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**HICC**

రాష్ట్ర క్రీడా, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఈరోజు హైదరాబాద్, HICC లో జరిగే మొదటి విడత తెలంగాణ స్పోర్ట్స్ కాన్ క్లేవ్ ను ప్రారంభించారు. ఈ రెండు రోజుల కాన్ క్లేవ్ లో రాష్ట్రంలో క్రీడా అభివృద్ధి, రాష్ట్ర క్రీడా పాలసీ 2025 పై చర్చిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శాట్ చైర్మన్ శివసేన రెడ్డి, క్రీడా సలహాదారు జితేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, శాట్ MD సోని బాలా, జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడా ప్రముఖులు, క్రీడా సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

ఎస్.డి.పి

**పొన్నం**

బీసీలకు రాజకీయ విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును బిజెపి అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బీసీ రిజర్వేషన్ బిల్లులో తప్పులు ఉంటే సవరించి, ఆ బిల్లును కేంద్ర ప్రభుత్వంతో ఆమోదింపజేయాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ నుండి కుల గణన చేసి

న్యాయపరమైన చిక్కులు  లేకుండా తమ పార్టీ గవర్నర్ కి పంపించి అక్కడి నుండి రాష్ట్రపతికి పంపించడం వరకు  చిత్తశుద్ధితో పనిచేసిందని మంత్రి పేర్కొన్నారు. బిజెపి నేతలు తమ ధర్నా ఢిల్లీలో  చేసి ప్రధానమంత్రి నరేంద్రమోదిని ఒప్పించాలని అన్నారు.

ఎస్.డి.పి

**సమ్మక్క, సారక్క మహా జాతర**

మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల మహా జాతరను వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించనున్నట్లు  కోయ పూజారులు ప్రకటించారు. తొలిరోజు కన్నెపల్లి నుంచి సారలమ్మను, గోవింద రాజు, పగిడిద్ద రాజులను గద్దెపైకి తీసుకురావడంతో జాతర మొదలవుతుంది. రెండో రోజు చిలకల గుట్ట నుంచి సమ్మక్క దేవతను గద్దె మీదకు తీసుకొస్తారు. మూడో రోజు  వన దేవతలకు భక్తులు తమ తమ మొక్కులను చెల్లించే కార్యక్రమం ఉంటుంది. నాలుగో రోజు  దేవుళ్ల వన ప్రవేశంతో జాతర ముగుస్తుందని కోయ పూజారులు వెల్లడించారు.

**డెస్క్**

**"స్కూల్ బ్యాంక్ ఆఫ్ గర్రెపల్లి"**

చినప్పటి నుంచే పిల్లలు ఆర్థిక క్రమశిక్షణను అలవరుచుకునే లా పెద్దపల్లి జిల్లా, సుల్తానాబాద్ మండలం, గర్రెపల్లిలోని జిల్లా పరిషత్      పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు స్కూల్ బ్యాంక్ ఆఫ్ గర్రెపల్లి     పేరుతో   ప్రారంభించారు. బ్యాంకు లాగానే నిత్యం కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. డబ్బు డిపాజిట్  ,  విత్ డ్రా చేసేందుకు ఫామ్లతో పాటు కేవైసీ ద్వారా ఖాతాలను తెరుస్తున్నారు. పాఠశాలలోని మొత్తం 207 విద్యార్థుల్లో ఇప్పటి వరకు 121 మంది ఖాతాలు తెరిచార ని, ఉపాధ్యాయుడు వెంకటేష్ చెప్పారు  . సొంతంగా బ్యాంకు కార్యకలాపాలు నిర్వహించటం వల్ల చాలా విషయాలు నేర్చుకుంటున్నట్లు విద్యార్థిని మౌనిక చెప్పారు.

బైట్ ... టీచర్, స్టూడెంట్

**పీటీసీ - పెద్దపల్లి**

**ముఖ్యమంత్రి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో జరుగుతున్న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ - ఏఐసీసీ వార్షిక సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ మన దేశానికి రాజ్యాంగాన్ని ఇచ్చిందని, అధికారం ఉన్న లేక పోయినా తాము ప్రజాపక్షమే అని అన్నారు. సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందని, బిజెపి సహా ఇతర పార్టీలు అధికారం లేకపోతే ఇంటికే పరిమితమవుతాయని విమర్శించారు. సదస్సు ముగిసిన అనంతరం ఈ సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  హైదరాబాద్ తిరుగు పయనం కానున్నారు.

డెస్క్

**పోషణ వారోత్సవాలు**

"తల్లిపాలకు ప్రాధాన్యతను ఇవ్వండి - స్థిరమైన మద్దతు వ్యవస్థలను నిర్మాలించండి " నినాదంతో  ఈనెల ఏడవ తేదీ వరకు అంగన్వాడి కేంద్రాలలో పోషణ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని మహబూబాబాద్ జిల్లా డి డబ్ల్యు ఓ శిరీష తెలిపారు.  మా ఆకాశవాణి ప్రతినిధి  సోమా పురుషోత్తం తో ఆమె మాట్లాడుతూ..  తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.

**------------ బైట్ శిరీష -----------**

**పీటీసీ – మహబూబాబాద్**

**మంత్రి వాకిటీ శ్రీహరి**

ప్రతి విద్యార్థి త మ తల్లి పేరిట మూడు మొక్కలు నాటే విధానాన్ని రాష్ట్రం మొత్తం పాటించేలా కృషి చేస్తానని పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. వన మహోత్సవంలో భాగంగా నారాయణపేట జిల్లా , మక్తల్ మండలం సంగంబండ గురుకుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొ ని, ఆయన తల్లి రాములమ్మ పేరిట విద్యా ర్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మంత్రి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

**Byte: Minister Vakiti Srihari**

**పీటీసీ – మహబూబ్ నగర్**

**WEATHER**

బంగాళాఖాతంలో కొనసాగుతున్న ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో పలు చోట్ల ఈరోజు, రేపు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. నైరుతి రుతుపవనాలు తెలంగాణాలో బలహీనంగా వున్నాయి. గత 24 గంటల్లో అక్కడక్కడ వర్షం కురిసింది. కాగా ఈనెల 6వ తేదీ నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలియజేసింది.

**పీఎస్**

**శ్రీశైలం**

శ్రీశైలం జలాశయానికి వరద కొనసాగుతోంది. 2 లక్షల 70 వేల క్యూసెక్కులు జలాశయంలోకి వస్తుండగా 8 గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కుడి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా 26 వేల క్యూసెక్కులు, ఎడమ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా 35 వేల క్యూసెక్కులు వినియోగిస్తున్నారు. శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882 అడుగులుగా ఉంది.

**డెస్క్**

**నాగార్జున సాగర్**

నాగార్జున సాగర్ జలాశయానికి కూడా వరద కొనసాగుతోంది. 2 లక్షల 54 వేల క్యూసెక్కుల నీరు జలాశయంలోకి వస్తుండగా అంతే నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటి మట్టం 585 అడుగులుగా ఉంది. మరోవైపు జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.

**డెస్క్**

**బ్యాలెట్ బాక్సులు**

రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల కోసం బ్యాలెట్ బాక్సులను నిల్వ చేసే స్ట్రాంగ్ రూములను సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. జిల్లా, రెవెన్యూ డివిజన్, మండలాల వారీగా గుర్తించిన స్ట్రాంగ్ రూముల వివరాలు ఇవ్వాలని కోరింది. బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సిబ్బంది, ఇతర సామాగ్రితో పాటు పూర్తి సమాచారాన్ని నిర్ణీత నమూనాలో పంపించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం అంతకుముందే సూచించింది.

**డెస్క్**

**సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పాదయాత్ర**

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ చేపట్టిన జనహిత పాదయాత్ర ఈరోజు సంగారెడ్డి జిల్లాలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా జోగిపేటలోని నెహ్రూ మెమోరియల్ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శ్రమదానం నిర్వహించారు. అనంతరం యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి మీనాక్షి నటరాజన్ మొక్కలు నాటారు. కాగా ఈ మధ్యాహ్నం సంగుపేట శివారులో కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం కానున్నారు.

**SANGAREDDY. PTC**

**ఇగ్నో**

ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం – ఇగ్నోలో అడ్మిషన్లకు దరఖాస్తు గడువును ఈ నెల 15వ తేదీ వరకు పొడిగించినట్లు హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం సంచాలకులు డాక్టర్ కె. రమేష్ తెలిపారు. సర్టిఫికెట్, డిప్లొమా, పీజీ సర్టిఫికెట్, పీజీ డిప్లొమా, డిగ్రీ, పీజీ ప్రోగ్రామ్ లలో చేరడానికి www.ignou.in వెబ్ సైట్ లో ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**డెస్క్**

**ఆసిఫాబాద్ జిల్లా**

తల్లిపాలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయని ఆసిఫాబాద్ జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతిగౌడ్ అన్నారు. జిల్లాలోని జైనూర్ మండలం పవార్ గూడలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడుతూ... శిశువు జన్మించిన గంటలోపు ముర్రిపాలను పట్టించాలని తల్లిపాలలో అనేక రకాల పౌష్టికాలు లభిస్తాయని చెప్పారు.

**పీటీసీ – ఆసిఫాబాద్**

**DOST**

రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు కోసం నిర్వహించే దోస్త్ దరఖాస్తు ప్రక్రియ నేటితో ముగియనుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని కాలేజీల్లో కలిపి మొత్తం 4 లక్షల 36 వేల సీట్లు ఉన్నాయి. మూడు విడతల కౌన్సెలింగ్ ప్రక్రియ తర్వాత కూడా దాదాపు 2 లక్షల సీట్లు భర్తీ కాలేదు. దీంతో ప్రత్యేక దరఖాస్తు ప్రక్రియను ప్రకటించారు. దీని గడువు జులై 31తో ముగియగా ఆగస్టు 2 వరకు పొడగించారు. కాగా మరోసారి పొడిగించే అవకాశం లేదని అధికారులు స్పష్టం చేశారు.

**డెస్క్**